VICTORY

విక్టరీ

# సుగుణ శతకము



పబ్బోజు నరసింహాచారి

# సుగుణ శతకము

(అక్షరాకృతి)

రచయిత :

**పబ్బోజు నరసింహాచారి**

**విక్టరీ పబ్లిషర్స్**

డోర్. నెం. 30-17-18, వారణాశివారి వీధి, సీతారాంపురం,

విజయవాడ- 520 002. ఫోన్ : 0866 - 2444156.

## విఘ్నేశ్వర స్తుతి



**ఆ.వె. శ్రీకరాయ ఇష్టసిద్ధి ప్రసాదాయ**
**గజముఖ గణపాయ గౌరిపుత్ర**
**ప్రథమ పూజ్య నీకు ప్రణిపాతమొనరింతు!**
**సుముఖ భాషకారి సుగుణచారి!! 1**

**టీకా :** సుముఖ భాషకారి = చక్కగా మాట్లాడువాడు; శ్రీకరాయ = శుభముల (సిరుల) నొసగువాడు; ఇష్టసిద్ధి ప్రసాదాయ = కోరికలను సిద్ధింపచేయువాడు; గజముఖుడు = ఏనుగు ముఖం కల్గినవాడు; గౌరిపుత్రుడు = పార్వతీదేవి తనయుడు; ప్రథమపూజ్యుడు = మొదటి పూజలందుకొనువాడు; ప్రణిపాతము = నమస్కారము.

**తాత్పర్యము :** శుభాలు కలుగజేయువాడు, కోరికలను సిద్ధింపచేయువాడు, గజముఖుడు, మొదటి పూజలందుకొనెడివాడు, పార్వతీదేవి తనయుడయిన విఘ్నేశ్వరునికి శతకకర్త మొదటగా నమస్కారము చేస్తున్నాడు.

## వాగ్దేవి ప్రార్థన

**ఆ.వె. తలపులన్ని మనసు తలుపుమాటున దాగ**
**తరలునటుల చేసె తరళ నేత్ర -**
**బాసరపురవాసి వాగ్దేవికి ప్రణతి !**
**సుముఖ భాషకారి సుగుణచారి !! 2**

**టీకా :** తలపులు = ఆలోచనలు; మనసు తలుపు మాటున = మనస్సులోన; దాగ = దాగి ఆగిన ; తరలునటుల = బహిర్గతమయ్యేలా; తరళనేత్ర = ప్రకాశవంతమైన కన్నులు కలిగిన; బాసరపురవాసి = బాసర పట్టణంలో వెలసిన; వాగ్దేవి భారతి = సరస్వతీ దేవి; ప్రణతి = నమస్కారము

**తాత్పర్యము :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, ఆదిలాబాద్ జిల్లా పరిధిలోని బాసర పట్టణంలో కొలువు దీరినది – ప్రకాశవంతమైన నయనాలతో విరాజిల్లుతున్న సరస్వతీదేవి. తన మనసు తలుపు మాటున దాగి ఆగిపోయిన ఎన్నో ఆలోచనలకు అక్షరరూపం కల్పించి, ఈ కృతికి వెలుగు ప్రసాదించిన ఆ తల్లికి – శతకకర్త సవినయంగా నమస్కరిస్తున్నాడు.

## దేవతార్చన

**ఆ.వె. తుల్జపురములోన తొంగలించిన తల్లి**
**భక్తియలరగొలుతు శక్తి ధాత్రి -**
**ప్రథమ శతక పుత్రి ప్రభవమందెడి వేళ!**
**సుముఖ భాషకారి సుగుణచారి!! 3**

**టీకా :** తుల్జాపురము = మహారాష్ట్రలోని, షోలాపూర్ సమీపాన గల పురము; తొంగలించిన = వర్ధిల్లిన; భక్తియలర = మెండు భక్తితో; కొలుతు = సేవింతు, ప్రార్థింతు శక్తి = శక్తి స్వరూపిణి శ్రీ భవానీదేవి; ధాత్రి = భూమి; ప్రథమ = మొదటి ; శతకపుత్రి = శతకమనే పుత్రిక; ప్రభవము = జననము

**తాత్పర్యము :** మహారాష్ట్రలోని, షోలాపూర్ సమీపాన గల తుల్జాపూర్ అను పట్టణంలో వర్ధిల్లుతోంది – శక్తి స్వరూపిణి అయిన శ్రీ భవానీదేవి మాత. ఈ అమ్మవారు ఛత్రపతి శివాజీకి ఖడ్గమును ప్రసాదించి ఆశీర్వదించిందని ప్రతీతి! తన మొట్టమొదటి శతకమనే పుత్రిక జననమొందిన శుభవేళ – ఎంతో మహత్తు గల ఈ అమ్మవారిని శతకకర్త అత్యంత భక్తిప్రపత్తులతో కొలుస్తున్నాడు.

## గురువందనం !

**ఆ.వె. మగత నిద్రలోన మారుతి సహితంగ**
**స్వప్నదర్శనమ్ము సాయి యొసగె**
**జన్మ ధన్యమయ్యె జగదీశ వందనం !**
**సుముఖ భాషకారి సుగుణచారి !! 4**

**టీకా :** మారుతి సహితంగా = ఆంజనేయ స్వామితో కలసి; స్వప్న దర్శనము = కలలో సాక్షాత్కారము.

**తాత్పర్యము :** తనను నమ్మిన వారికి సమాధినుండే సమాధానమిస్తానని ఒకానొక సందర్భంలో సెలవిచ్చారు శ్రీ షిరిడి సాయిబాబా! అమృత తుల్యాలయిన ఈ పలుకులు శతకకర్త విషయంలో నిజమయ్యాయి. 1996లో మొట్టమొదటిసారి శతకకర్త కుటుంబ సభ్యులతో కలసి షిరిడి చేరుకున్నాడు. రాత్రి 8గం॥ప్రాంతంలో ప్రయాణ బడలిక వలన నిదురలోకి జారుకోగానే షిరిడీ సాయిబాబా, ఆంజనేయస్వామితో కలసి శతక కర్తకు స్వప్నంలో దర్శనమిచ్చారు. స్వప్నంలో సశరీరులై మారుతీ సహితంగా దర్శన భాగ్యమొసగిన శ్రీ షిరిడి సాయిబాబాకు– తన జన్మను ధన్యం చేసినందుకు వందనం చేస్తున్నాడు.

## పితృ స్మరణ

ఆ.వె. సరసభాషకారి సభరంజనాకారి
బలిత భావధారి బ్రహ్మాచారి
మజ్జనకుని దలతు మన్నిక చేతను !
సుముఖ భాషకారి సుగుణచారి !! 5

**టీకా :** సరస భాషకారి = హాస్యరసయుక్తంగా మాట్లాడువాడు; సభరంజనాకారి = తన చుట్టూ ఉన్నవారిని రంజింపచేసేవాడు; బలిత = దృఢమైన; భావధారి = భావాలు కలిగిన; మత్+జనకుడు = మా తండ్రిగారు; తలచు = స్మరించు; మన్నిక చేత = గౌరవంతో.

**తాత్పర్యము :** హాస్యంగా మాట్లాడుతూ, తన చుట్టూ ఉన్నవారిని రంజింప చేసేవారని, తనకంటూ ప్రత్యేకమైన కొన్ని దృఢమైన అభిప్రాయాలు కలిగి ఉండేవారని తన తండ్రి అయిన బ్రహ్మశ్రీ బ్రహ్మాచారి గారిని స్మరించుకుంటున్నాడు – శతకకర్త.

## మాతృస్తవము

ఆ.వె. జన్మ జన్మలందు జగతి మానవ జన్మ
జన్మ నొసగి మరల జననమొంది
మమత పంచి పెంచె మదనమ్మ మాయమ్మ!
సుముఖ భాషకారి సుగుణచారి!! 6

**టీకా :** జన్మజన్మలందు = అన్ని జన్మలలో; మరల జననము = పునర్జన్మ; మమత = ప్రేమానురాగాలు.

**తాత్పర్యము :** ఎన్నెన్నో జన్మల తర్వాత మానవుడు దుర్లభమైన ఈ మానవ జన్మ పొందుతాడని మన విశ్వాసం. అటువంటి ఉత్కృష్టమైన తన జన్మను ఫణంగా పెట్టి, నవమాసాలు మోసి బిడ్డకు జన్మనిచ్చిన కన్నతల్లికది పునర్జన్మ అవుతుంది. ఆ విధంగా తనకు జన్మనిచ్చి ప్రేమానురాగాలు పంచి, పెంచిన తన కన్నతల్లి – శ్రీమతి మదనమ్మను మనసా స్మరిస్తున్నాడు – శతక కర్త.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/book/Suguna+Satakam**

* * *